కళకళలాడుతున్న ఆ రైల్వే స్టేషన్ వికసించిన విద్యుత్తేజం లాగుంది. ప్రయాణీకులతో. వారికి వీడ్కోలు చెప్పటానికి వచ్చిన వారితో ప్లాట్‌ఫాం అంతా చెలరేగిన జనసమ్మర్దంలాగా. జనసముద్రం లాగా. జీవితం లాగా. జీవితంలోని పద్మవ్యూహంలాగా వుంది. రకరకాల మనుష్యులతో. రకరకాల వేషభాషలతో ఆ వాతావరణమంతా "నానాజాతి సమితిలాగా". "దునియా కా మేలా" లాగా వుంది. ఇంతలోనే మైక్‌లో "బొంబాయికి వెళ్ళే మినార్ ఎక్స్‌ప్రెస్ ఒకటవ నంబరు ప్లాట్‌ఫాం నుంచి కొద్ది నిముషములలో బయలుదేరుతున్నది" అని అనౌన్సు చేశారు.

రైలు కదులుతున్న సమయంలో ఓ కుర్రాడు. మరో ముసలాయనా పరిగెత్తుకుంటూ వచ్చారు. ఆ కుర్రాడు కదులుతున్న రైల్లోని ఓ అన్‌రిజర్వ్డ్ బోగీలోకి తన సూట్‌కేసును విసిరేశాడు. అప్పటికే రైలు కాస్త వేగాన్ని పుంజుకుంది. జీవితాన్వేషణలో ఉన్న ఆ కుర్రాడు వేగాన్ని అందుకుంటున్న ఆ బ్రతుకు బండిలోకి గభాలున ఎక్కేశాడు. అది నిజంగా అతనికి జీవితాన్వేషణే. జీవనసమరమే. రిటైర్ అయిన ఆ ముసలి తండ్రికి అతను పెద్ద కొడుకు మాత్రమే కాదు. ముగ్గురు చెల్లెళ్ళకు. ఇద్దరు తమ్ముళ్ళకు అన్నయ్య కూడా. డిగ్రీ వున్నా ఉద్యోగం రాని నిత్యదరిద్ర నిరుద్యోగి. ముసలి తండ్రి బాధల్ని. బరువుల్ని దూరం చేయలేక. కన్నీళ్ళనీ. కష్టాలనీ దిగమింగుతూ. ఉద్యోగాల వేటలో విసిగి. వేసారిపోయి చివరికి ఇక లాభంలేదనుకుని తెగించి. వాళ్ళ కాళ్లూ. వీళ్ళ కాళ్ళూ పట్టుకుని ఓ పదివేల రూపాయిల అప్పు సంపాదించాడు. ఆ డబ్బుతో దుబాయికి వెళ్ళాలని అతని ప్లాను. ఒక ఏజెంటు ద్వారా బొంబాయి నుంచి దుబాయికి ప్లేన్ టికెట్టు కూడా బుక్ చేయించాడు. ఇప్పుడు అతని జీవితంలోని లక్ష్యం. గమ్యం దుబాయి. వేలకు వేలు డబ్బులు సంపాదించి తన వాళ్ళందరినీ సుఖపెట్టటమే అతని ఆశయం. ఆదర్శం.





"ఒరే బాబూ జాగ్రత్త అక్కడికి చేరుకోగానే లెటరు రాయి. ఆరోగ్యం జాగ్రత్త. ప్రతినెలా మనీ ఆర్డర్ చెయ్యటం మాత్రం మరచిపోకు" అంటూ ఆ ముసలి తండ్రి ఆ కొడుకుకు హెచ్చరికలు చేస్తూ. వేగాన్ని అందుకుంటున్న రైలుతో పాటు తనూ ఆయాసపడుతూ పరిగెడుతున్నాడు.

"సరే నాన్నా. ఇక నువ్వు పరిగెత్తకు. వెళ్ళగానే లెటరు రాస్తాగా" అని కుర్రాడు మరీ మరీ చెబుతున్నా కొడుకు మీద ఉన్న ప్రేమ ఆ ముసలతన్ని నిలవనీక అలా పరిగెత్తిస్తూనే ఉంది. కన్నతండ్రి ప్రేమకు కదిలిపోయిన ఆ కొడుకు కళ్ళలో కన్నీటి అలలు. కన్నీటి తెరలు. గుండె నుంచి గొంతులోకి దుఃఖపు పొరలు.

కొడుకు రూపాన్నంతటినీ తన కళ్ళల్లో నింపుకుని. అతన్నే చూస్తూ పరిగెడుతున్న ఆ తండ్రికి ప్లాట్‌ఫాంపైనున్న అరటి తొక్కలు కనబడక వాటిపై కాలేసి జర్రున జారి క్రిందపడ్డాడు. ఆ వూపులో. ఆ విసురులో ప్లాట్‌ఫాంకు రైలు చక్రాలమధ్యకు వెళ్ళిపడ్డాడు. ఆ జగన్నాథ రథచక్రాల క్రింద అతను నలిగిపోయి 'బాబూ' అంటూ కేకవేసి ప్రాణాలు విడిచాడు.

మరుక్షణమే ఆ స్టేషనంతా కేకలతో. హాహాకారాలతో. అయ్యయ్యోలతో. సానుభూతులతో కలగాపులగపు ధ్వనులతో నిండిపోయింది. పరిగెత్తుతున్న రైలు ఈ పాపం నాది కాదన్నట్లు నిరపరాధిలా నిలుచుండిపోయింది. ఆగిపోయింది. కాని రంగుల రాట్నంలా నిరంతరంగా తిరిగే ఈ జీవితం ఆగుతుందా? ఆగదు అని ఆ కన్న కొడుకే రుజువుచేశాడు

తన తండ్రి మరణాన్ని అతను కళ్ళారా చూశాడు అతనిలోని పుత్రప్రేమ తన జడని కన్నీళ్ళతో ఆ తండ్రికి అశ్రుతర్పణం గావించింది. కాని అతను మాత్రం రైలు నుంచి క్రిందకు దిగలేదు. తండ్రి శవం వద్దకు వెళ్ళలేదు. కారణం? అతని లక్ష్యం. గమ్యం. ఆశయం. ఆదర్శం దుబాయికి వెళ్ళటం. డబ్బు సంపాదించటం.



ఆ తర్వాత తన తమ్ముళ్ళను. చెల్లాయిలను సుఖపెట్టి. అభివృద్ధిలోకి తీసుకు రావటం ఇదే అతని జీవిత ధ్యేయం. ఒక వేళ అతనిప్పుడు తండ్రి అంత్యక్రియల కోసం ఆగిపోతే. పదివేలుపోసి కొనుక్కున్న ప్లేన్ టికట్టు వృధా అవుతుంది. యిక మళ్ళీ జన్మలో దుబాయికి వెళ్ళలేడు. చివరికి ఆ పదివేల రూపాయల అప్పును కూడా తీర్చలేడు.

ఈ విధంగా అతనిలో ఆలోచనల వరం పరలు. ఆలోచనల అల్లకల్లోలం. ఆలోచనల ఆటుపోట్లు. ఆగిపోయిన ట్రెయిన్‌తో ఆగిపోని అతని బ్రెయిన్. ఆలోచించే అతని బ్రెయిన్. అతనిలోని కొడుకుకు. అన్నయ్యకు మధ్య ఘర్షణ. వర్తమానానికి. భవిష్యత్తుకు మధ్య ఘర్షణ. ఆలోచించి. ఆలోచించి చివరికి అతను దుబాయికి వెళ్ళటానికే నిశ్చయించుకుని తన కళ్ళల్లోని నీళ్ళను. గుండెలోని బాధను బలవంతంగా అణచివేసుకున్నాడు

ఈలోగా రైల్వేవాళ్ళు వచ్చి ఆ శవాన్ని రైలు చక్రాల క్రింద నుంచి తీసి పక్కన ప్లాట్‌ఫాంపై పడుకోబెట్టారు. ఆ శవం కళ్ళు అలా తెరుచుకునే ఉన్నాయి. ఆకళ్ళలోకి చూస్తూ. "నన్ను క్షమించు నాన్నా" అని ఆ కొడుకు మనస్సులోనే బోరుమని ఏడుస్తుంటే....

ఈ దారుణ దృశ్యాన్ని, దయనీయ దృశ్యాన్ని నేను చూడలేను మొర్రో అన్నట్లు కేకలతో, పెడబొబ్బలతో ఆ రైలు రోదిస్తూ ముందుకు సాగిపోయింది.

మనిషి సృష్టించిన డబ్బు తిరిగి మనిషినే శాసిస్తుంది. నియంత్రిస్తుంది! రక్తసంబంధాల నుంచి సామాజిక సంబంధాల వరకు అన్ని రకాల సంబంధాలను డబ్బు ప్రభావితం చేస్తుంది. డబ్బు మానవజాతి పాలిట భస్మాసుర హస్తం లాగా మారింది. గాలి లేకపోయినా జీవించవచ్చేమో కాని డబ్బు లేకపోతే మాత్రం జీవించలేము. మనీ. పైసా. డబ్బు. రూపాయి. రూబుల్. డాలర్ ఇలా పేరేదైనా దాని స్వభావం మాత్రం మనిషిని లొంగదీసుకుని తనకు బానిసగా మార్చుకోవటమే. డబ్బు ముందు ఏ బంధాలు. ఏ ప్రేమలూ నిలవలేవని ఆ రైల్వే స్టేషన్‌లోని దుర్ఘటన మరోసారి రుజువుచేసింది.

మరణించిన కోపర్నికస్ మళ్ళీ జన్మిస్తే "భూమి సూర్యుడి చుట్టూ మాత్రమే కాదు డబ్బుచుట్టూకూడా తిరుగుతుందని" ఈసారి సరికొత్త సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తాడేమో?

# సంఖ్యా వినోదం

ఏదేని మీ యిష్టం వచ్చిన సంఖ్య తీసుకోండి. ఈ తీసుకున్న సంఖ్య బేసి సంఖ్య అయితే. దాన్ని 3 చేత గుణించి. 1 కలిపి దాన్ని సగం చేయండి. తీసుకున్న సంఖ్య సరి సంఖ్య అయితే దాన్ని సగం చేయండి. ఫలితాన్ని కూడా మరల యీవిధంగానే చేయండి. ఈ పద్ధతిని మరల మరల కొనసాగించుకొంటూపోతే మీకు ఒకదశలో 1 వస్తుంది.

ఉదా : 17 తీసుకుందాం. ఇది బేసి సంఖ్య. దీన్ని 3 చేత గుణించి 1 కలుపగా 52 వస్తుంది. ఇది సరిసంఖ్య కాబట్టి దీన్ని సగం చేయాలి. 52లో సగం 26. ఇదే పద్ధతిని కొనసాగించుకొంటూ పోగా.

26–13–40–20–10–5–16–8–4–2–1—ఇచ్చట 17 నుంచి 1. పండ్రెండు స్టెప్స్‌లో వచ్చింది మరొక ఉదాహరణ : 35 తీసుకుందాం 35–106–53–160–80-40-20-10-5-16-8-4-2-1 - 35 నుంచి 1 పదమూడు స్టెప్స్‌లో వచ్చింది. 41 తీసుకుని యిదే పద్ధతిని చేసుకొంటూపోతే. 41 నుంచి 1 రావటానికి 108 స్టెప్స్ తీసుకుంటుంది. మీరు మరికొన్ని సంఖ్యలు తీసుకుని ఎన్ని స్టెప్స్‌లో 1 వస్తుందో చూడండి. తీసుకున్న సంఖ్యకు. స్టెప్స్ సంఖ్యకు యేదేని సంబంధం (link) వున్నదేమో పరిశీలించండి.

శాస్త్రజ్ఞులు కంప్యూటరు ద్వారా 600 000 00 వరకు ప్రతి సంఖ్యను తీసుకుని పరీక్ష చేశారు. ప్రతి సంఖ్యకు యేవో కొన్ని స్టెప్స్ తరువాత 1 రావటం గమనించారు. అయినా ప్రయోగరీత్యా కోటి సందర్భాలలో రుజువైన ఒక ధర్మం. తరువాత సందర్భాలలో కూడా రుజువవుతుందన్న హామీయేమీ లేదు ఉదాహరణకు. $991n^2+1$ తీసుకోండి దీనిలో n కు 1.2.3.4.5..... యీ విధంగా మీయిష్టం వచ్చిన విలువలు యిచ్చుకొంటూ పోయి (మీ జీవితాంతం) $991n^2+1$ యే సందర్భంలోనన్నా వర్గసంఖ్య అవుతుందేమో చూడండి. ఏ ఒక్క సందర్భంలోను వర్గ సంఖ్య అవదని తెలుసుకుంటారు. అంతమాత్రాన n యొక్క యే విలువకూ $991n^2+1$ వర్గసంఖ్య అవదని సాహసించి చెప్పారంటే. మీరు పప్పులో కాలు వేశారన్నమాటే. nకు 12055735790331359447442538767 యిచ్చి చూడండి. $991n^2+1$ వర్గ సంఖ్య అయి కూర్చుంటుంది.—కాబట్టి గణితశాస్త్రరీత్యా రుజువయ్యే వరకు. ప్రయోగంద్వారా గమనించిన ఒక ధర్మం. అన్ని సందర్భాలలోను నిజమవుతుందని నమ్మటానికి వీలు లేదు.

ఈవిధంగా ఎన్ని స్టెప్స్ వేసినా 1 రాదని ఒక్క ఉదాహరణ అయినా చూపినవారికి గాని. అన్ని సందర్భాలలోను చివరకు 1 వస్తుందని ఋజువు చేసిన వారికిగాని ఒక మంచి బహుమతి యిస్తానని కేంబ్రిడ్జికి చెందిన శాస్త్రజ్ఞుడు కాక్స్టర్ ప్రకటించాడు. ఈ ప్రకటన చేసి పుష్కరం దాటిపోయింది. అయినా ఈ సమస్య అపరిష్కృతంగానే మిగిలిపోయింది. ప్రయత్నం చేస్తానంటారా? తప్పక చేయండి.

ప్రశ్న (21) : ప్రపంచంలో అత్యధికంగా అధ్యయనం చేయబడ్డ శాస్త్ర గ్రంథమేది ?

ప్రశ్న (22) : గణిత శాస్త్రంలో పరిశోధన చేసిన వారికి ఇచ్చే అత్యుత్తమ బహుమతి పేరేమిటి ?

## తెలుసుకోండి

రెండు వరుస సంఖ్యల మొత్తం వర్గ సంఖ్య అయితే. ఆ సంఖ్యల వర్గాల భేదం కూడా వర్గ సంఖ్య అవుతుంది.

ఉదా : $5+4=9=3^2$ ; $5^2—4^2=9=3^2$

## క్రితంవారం ప్రశ్నలకు జవాబులు

ప్రశ్న (19) : వ్యాసము వృత్తాన్ని రెండు సమభాగాలు చేస్తుందని. అర్థ వృత్తములోని కోణము లంబకోణమని. సమద్విబాహు త్రిభుజములో. సమాన భుజాల కెదురుగావుండే కోణాలు సమానమని. రెండు సరళ రేఖలు ఖండించుకొనేటప్పుడు సముఖ కోణాలు సమానమని చెప్పినవాడు థేల్స్ (Thales). గ్రీకు ఫిలాసఫర్‌గా యితడు పాఠకలోకానికి చిర పరిచితుడు.

ప్రశ్న (20) : 2ను నాలుగుసార్లు ఉపయోగించి 7 రకాలుగా వ్రాయవచ్చు. వీటన్నిటిలో 22 22 పెద్దది. దీని విలువ 24194304 అవుతుంది. ఇది యెంత పెద్ద సంఖ్యో మీరే ఊహించండి.

—జగన్మోహనరావు